క్లుప్తంగా

అన్నదానం



పర్వతగిరి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అతని కుమారుడు చేతస్‌నాయక్ జన్మదినం సందర్భంగా అతని జ్ఞాపకార్థం హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక వికలాంగులు, అనాథ పిల్లలకు ఆదివారం అన్నదానం చేశారు. శ్రీనివాస్‌నాయక్ కుటుంబ సభ్యులు విద్యార్థులకు, పిల్లలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో వికాస కేంద్రం నిర్వాహకురాలు బండ రామలీల, ధినేశ్ నాయక్, సుమిత్ర, జాటోతు ప్రేమ్, గుగులోతు సురేశ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ను గెలిపించాలి'

ఖానాపురం : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడారు. దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పతనమైందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి సబ్‌స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు నేపథ్యంలో నేడు (సోమవారం) ఉదయం 8 నుంచి 10 గంటల వరకు కొత్తపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ కన్న రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీ తండా 11 కేవీ పరిధిలో చెట్టు కొమ్మల కత్తిరింపు, లైన్ మరమ్మతుల క్రమంలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఐనవోలు మల్లన్నకు పూజ



ఐనవోలు : ప్రఖ్యాత ఐనవోలు మల్లన్నను తీన్మార్ మల్లన్న ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు తీన్మార్ మల్లన్నకు మల్లికార్జునస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శివ, మధు, మధుకర్, మురళి, రవీందర్, అశోక్, మోహన్, రఘువర్మ, రాకేష్, ప్రశాంత్, సురేష్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగశాయిపేటకు చెందిన ఆసం సాజన్ ఇటీవల పోగొట్టుకున్నారు. ఈమేరకు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్‌ను సాజన్‌కు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఆదివారం సాయంత్రం అప్పగించారు.

ఆస్పత్రిలో పండ్ల పంపిణీ



కాశిబుగ్గ: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, జనయేత్రి ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో రోగులకు జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మహమ్మద్ రహీంఖాన్, కార్యదర్శి పవన్‌కుమార్, శ్రీదర్, ఖాజా, జమీల్, వైద్యులు శ్రీలత, అక్షిత, మానస తదితరులు పాల్గొన్నారు.

'శ్వేతార్క'లో చండీహోమం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని సోమిడి రోడ్డులోని విష్ణుపురం ప్రాంతంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆదివారం శుభకృత్ నామ సంవత్సర చివరి చండీహోమాన్ని నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో చండీహోమాన్ని పూర్ణాహుతితో ముగించారు. హోమం వలన కలిగే ఫలితాలపై భక్తులకు సాయిచంద్ర శర్మ అనుగ్రహభాషణం చేశారు.

రేపు గుండ బ్రహ్మయ్య జాతర

● నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

సంగెం : మండలంలోని గవిచర్లలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా గుండ బ్రహ్మయ్య జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు. జాతర నిర్వహణ కోసం ఆలయాన్ని, ఆలయ ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్నారు. అత్యంత ప్రసిద్ధి చెందిన ఈ జాతరకు గవిచర్లతో పాటుగా మండలంలోని రామచంద్రాపురం, లోహిత, షాపూర్, తీగరాజుపల్లి, కాపుల కనిపర్తి, ఆశాలపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు ఎడ్లబండ్లపై తరలిరావడం పరిపాటి. రేపు (ఈనెల 9న) రాత్రి జాతర అత్యంత వైభవంగా, భక్తి,శ్రద్ధలతో నిర్వహంచనున్నారు.

ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణ

శరణాగతులకు అభయ హస్తములిచ్చి కాపాడే స్వయంభూలింగదాములైన గుండు బ్రహ్మయ్య గుడిలో ప్రతిరోజూ ఉదయం దూపదీప నైవేద్యం సమర్పిస్తారు. ఏటా ఉగాది రోజున జాతర సందర్భంగా ఆలయ చుట్టూ ఎడ్లబండ్లపై ప్రదక్షిణ చేసి గుండ బ్రహ్మయ్యలను భక్తులు దర్శించుకుంటారు. కాగా గుండ బ్రహ్మయ్య స్వామి మహిమ గల దేవుడని శరణు కోరిన వారికి అభయ హస్తమిచ్చి కాపాడుతాడని ప్రజల్లో విశ్వాసం ఉంది. భక్తులు నియమ నిష్టలు, పవిత్ర మనస్సుతో కోరిన కోర్కెలు తీర్చుతారని ప్రచారంలో ఉంది. గ్రామంలోని ఏ ఇంట్లో శుభకార్యం జరిగినా ముందుగా గుండ బ్రహ్మయ్యను దర్శించుకుని దీవేనలు పొందడం ఆనవాయితీగా వస్తోంది.



ఆలయంలోని శివలింగం, గుండ బ్రహ్మయ్య విగ్రహం

జాతరకు ఏర్పాట్లు పూర్తి

గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న గుండ బ్రహ్మయ్య జాతరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొంతం యాదగిరి తెలిపారు. జాతర సమయంలో భక్తులు సంయమనం పాటించి అందరికీ దర్శనం కలిగేలా చూడాలని, ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా సహకరించాలని ఆయన కోరారు.



గుండ బ్రహ్మయ్య ఆలయం

భారీ బందోబస్తు

జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్వతగిరి సీఐ శ్రీనివాస్, సంగెం ఎస్సై నరేశ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జాతరను సజావుగా, సంతోషంగా జరుపుకునేలా ప్రజలు సహకరించాలని ఎస్సై నరేశ్ కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

ముందస్తు ఉగాది వేడుకలు



ఉగాది వేడుకల్లో రజనీగుప్తా, ఆర్యవైశ్య వేదిక ప్రతినిధులు

నర్సంపేట : పట్టణంలోని ఆర్యవైశ్య వేదిక ప్రాంగణంలో స్థానిక ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు శింగిరికొండ రజనీగుప్తా ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా విభాగ సభ్యులు పిండి వంటలు, భక్షాలు, ఉగాది పచ్చడి తయారు చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రజనీ గుప్తా మాట్లాడారు. ఏటా ముందస్తుగా ఉగాది వేడుకలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకుంటామని తెలిపారు. అక్కాచెల్లెల్లు, బంధుమిత్రులు, పాడిపంటలు, పశువు, అన్నదాత రైతు ఆనందాన్ని గుర్తు చేస్తూ పండుగ వేడుకలు తంబోలా గేమ్స్‌తో ఆనందంగా నిర్వహించారు. కార్యక్రమంలో చందా స్రవంతి, ఇమ్మడి పద్మ, వజినపల్లి శారద, వేములపల్లి ఉమాదేవి, చకిలం శారద, రాజకళ, ప్రతిమ, అనూష, సువర్ణ, సుజాత, సంగీత, స్వరాజ్యం, మంజుల, సునంద, సాగరిక, పుష్పలత, మద్దేనపల్లి రమాదేవి పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

● మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపే లక్ష్యంగా శ్రేణులు పని చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ అనుబంధ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ కోరారు. ఆ పార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 203వ నంబర్ బూత్ పరిధిలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం నిర్వహించిన టిఫిన్ బైటక్ కార్యక్రమంలో శ్రీధర్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నారని, కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. బీజేపీతోనే సుపరిపాలన అందుతుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపడుతున్న కార్యక్రమాలను ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థిగా బరిలో నిలిచిన అరూరి రమేశ్‌కు అత్యధిక మెజార్టీ సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో హనుమకొండ జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, 3వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, నాయకులు నారెల్లి కుమార్, ఐత రవి, మల్లెపాక అనిల్, గిరి ప్రసాద్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

క్షుద్రపూజల కలకలం



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామం నుంచి కుమ్మరిగూడెం వెళ్లే దారిలో క్షుద్ర పూజలు ఆదివారం కలకలం సృష్టించాయి. గుర్తు తెలియని వ్యక్తులు మట్టితో బొమ్మ గీసి చెట్ల చుట్టూ నిమ్మకాయలు, అన్నం, పసుపు కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి పంది పిల్లను బలిఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. కొన్ని రోజులుగా ఇలాంటి కార్యక్రమాలు చోటు చేసుకుంటుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

'మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదు'

చెన్నారావుపేట : కాంగ్రెస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదని స్థానిక సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చుతోందని తెలిపారు. అధికారాన్ని కోల్పోయి కమీషన్లు దక్కక కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నట్టు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హయాంలోనే చెరువులను తవ్వించిన చరిత్ర ఉందన్నారు. పంటలకు మద్దతు ధర, ఏకకాలంలో రుణమాఫీ, తదితర కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటోందని చెప్పారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే యాంత్రీకరణ పేరుతో రైతులను మోసం చేసి వందల కోట్లు దండుకుని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. వందల కోట్ల అక్రమ సంపాదనపై విచారణకు సిద్ధ పడి నిజాయితిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని జీజీఆర్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భూష శ్రీశైలంను అతడి తండ్రి ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత ఐలయ్య చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహబూబ్‌పల్లికి చెందిన జిల్లా ఎల్‌డీఎం బ్యాంక్ మేనేజర్ హవేలి రాజును అతడి తండ్రి రాజేశ్వర్‌రావు గతంలో మృతి చెందిన క్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలున్నారు.

ధర్మతండాలో..

చెన్నారావుపేట : మండలంలోని ధర్మతండాకు చెందిన ఆంగోతు రమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్య శంకర్ ఆధ్వర్యంలో పరామర్శించారు. తొలుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం సాయం చేశారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమీరుద్దీన్, నాయకులు రాజు, రవి, భిక్షపతి, జానీ, రెడ్డి శ్రీను, భద్రు, సాలమ్మ పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్ : పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

వీధిలైట్లు వెలుగక ఇబ్బందులు

దుగ్గొండి : మండలంలోని శివాజినగర్‌లో 15 రోజులుగా వీధిలైట్లు వెలుగక ప్రజలు రాత్రివేళల్లో ఇబ్బంది పడుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆదివారం మీడియా ఎదుట వాపోయారు. చీకటిలో రాత్రివేళ ఇళ్ల నుంచి బయటికి రావాల్సి వస్తే పిల్లలు, వృద్ధులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారని చెప్పారు. మంచినీటి సరఫరా సరిగా లేకపోవడంతో ఎప్పుడు నీళ్లు వస్తాయో తెలియడం లేదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీధిలైట్ల, ఇతర సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మతోన్మాద శక్తులను కట్టడి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చిర్ర సూరి

ఖిలా వరంగల్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, ఆర్ఎస్ఎస్, మిత్ర పార్టీలు తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి కోరారు. వరంగల్ పడమరకోటలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో మైదం పాణి అధ్యక్షతన మాస్ లైన్ డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా సూరి మాట్లాడుతూ దేశం ప్రశాంతంగా ఉండాలన్నా, కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీని అడ్డుకోవాలన్నా, ప్రజలకు కనీస ప్రజాస్వామిక హక్కులు దక్కాలన్నా ఈసారి బీజేపీ అధికారంలోకి రాకుండా ప్రజలు జాగ్రత్త పడాలని సూచించారు. 10 ఏళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు ప్రధాని మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. సమావేశంలో సాబిరీకాని మోహన్, బోర్ల రమేష్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు, సాగర్, లక్క మురళి, మూర్తి పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



మడికొండ: మాస శివరాత్రి పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం యాగశాలలో గణపతి హోమం, రుద్ర హోమం, నిర్వహించారు. మాస శివరాత్రి కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి శేషుభారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణ శర్మ, దేవేందర్‌శర్మ, సాయిశర్మ, ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, ధర్మకర్తలు రొడ్డ దయాకర్, దండిగం శ్రీనివాస్, వస్కుల ఉమ, బైరి రాజు, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, భక్తులు సురేష్, రాజేందర్, రవి, వెంకన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన చెన్నకేశవస్వామి జాతర



ఆలయ ధ్వజస్తంభం వద్ద పూజ చేస్తున్న భక్తులు

దామెర : మండలంలోని కోగిల్వాయి చంద్రగిరి చెన్నకేశవస్వామి జాతర ఆదివారంతో ముగిసింది. చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుట్టపై 15 రోజులపాటు నిర్వహించిన జాతరకు భక్తులు భారీగా చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లించారు. పెద్ద గుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. టెంకాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వెంకట జోగాచార్యులు, పూజారులు దివి మురళిధరాచార్యులు, దివి కేశవాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించి గ్రామంలోని ఆలయానికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండ సురేశ్, వైస్ చైర్మన్ పాలకుర్తి అశోక్, చుక్క సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) సెకండరీ పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. 1998–99 సంవత్సరంలో పదోతరగతి తరగతి చదువుకున్న విద్యార్థులందరూ కలుసుకుని సందడి చేశారు. పాఠశాల రోజులను గుర్తు వేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలతో ఆనందడోలికల్లో తేలియాడారు. అప్పటి ఉపాధ్యాయులు ఆనంద్‌కుమార్, నిర్మలదేవి, రమణాచారి, రామాస్వామి, వేణుగోపాల్, రాజిరెడ్డి, కరుణాకర్, వీరయ్యను ఘనంగా సన్మానించారు.

ఓటు వినియోగంపై అవగాహన

వరంగల్: ఏనుమాముల పోలీసు స్టేషన్ పరిధిలోని మహిళలకు ఎన్నికల నిబంధనలు, ఓటుహక్కు వినియోగంపై ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ అవగాహన కల్పించారు. బాలాజీ నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నర్సింహరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్‌రావు

దేశాయిపేట: వరంగల్ తూర్పులోని 230 బూత్‌ల్లో బీజేపీ అభ్యర్థికి ఆధిక్యం తీసుకువచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడితే గెలుపు సాధ్యమని వరంగల్ తూర్పు నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. దేశాయిపేటరోడ్డులోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ పరిధి తూర్పులోని 12, 13, 18, 19, 21, 27వ డివిజన్ల బూత్ అధ్యక్షులు, బూత్ కార్యకర్తలతో ఆదివారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీబూత్‌లో 370ఓట్లు బీజేపీ అభ్యర్థికి వస్తే విజయం తథ్యమన్నారు. పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాషాయ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డాక్టర్ వి.మురళీధర్‌గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, వన్నాల శ్రీరాములు, టి.కుమారస్వామి, శ్రీనివాస్ గుప్తా, వన్నాల వెంకటరమణ, సతీష్‌షా, కుసుమ సతీష్, మార్టిన్ లూథర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీలలితా పంచరత్న పంచాంగం ఆవిష్కరణ



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

హన్మకొండ కల్చరల్: నూతన తెలుగు సంవత్సరాది క్రోధినామ సంవత్సర శ్రీలలితా పంచరత్న పంచాంగాన్ని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృసంఘం ఆధ్వర్యంలో హనుమకొండలో సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు అధ్యక్షతన వైద్యుడు పొలాస రమేశ్, పంచాంగ రత్న కట్టా వెంకట మధుసూదనాచార్యులు ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ అర్చక స్వాములు ఇటికెల సనాతనచార్యులు, తుమ్మెనెపల్లి రవీంద్రాచారి, సంఘం నాయకులు గజ్జెల వీరన్న, వీణవంక సదానంద, పెండోట చక్రపాణి, రావులకొలను రాంమూర్తి, సురేష్, శ్రీనివాస్, సోమేశ్వరాచారి, అలుగోజు కృష్ణమూర్తి, నాగసోమేశ్వరచారి, కట్టా ఈశ్వరప్రసాద్, నాగరాజారావు, డాక్టర్ పాటిశెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

'ఐకేపీ నుంచి సొసైటీకి బదిలీ చేయండి'

హసన్‌పర్తి: మడిపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ నుంచి పీఏసీఎస్‌కు బదిలీ చేయాలని కోరుతూ రైతులు ఎమ్మెల్యే నాగరాజుకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఐకేపీ కొనుగోలు కేంద్రం వల్ల తాము నష్టపోతున్నట్లు ఎమ్మెల్యేకు చెప్పారు. కొనుగోలు కేంద్రంలో అవినీతి చోటు చేసుకుంటోందని తెలిపారు. తరుగు పేరిట నిర్వాహకులు మోసం చేస్తున్నారని వాపోయారు. 42 కిలోల ధాన్యం తూకానికి బదులు 47 కిలోలు వేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తరుగు పేరిట బస్తాకు అదనంగా ఐదు కోత విధిస్తున్నారని వాపోయారు. ఫలితంగా తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు వివరించారు. సొసైటీ ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో 42 కిలోలు తూకం వేస్తున్నారని చెప్పారు. గంటూరుపల్లి, నాగారం గ్రామాల్లో ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో విజిలెన్స్ విచారణ సాగుతోందని తెలిపారు. ప్రస్తుతం ఆ రెండు కేంద్రాలు సొసైటీలకు అప్పగించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజమే ధ్యేయం

న్యూశాయంపేట: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత వికాస్ పరిషత్ డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని చెప్పారు. హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించనున్న మంగల్‌పాండే బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి బి.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోవింద రాజులు, చంచల్ అగర్వాల్, కన్వీనర్లు బీసీ రామారావు, బీఎస్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామానుజస్వామి, ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్, మాణిక్యరావు, వివేకానంద ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.